క్లుప్తంగా

యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శశాంక్‌గౌడ్



నియామకపత్రం అందుకుంటున్న శశాంక్

నల్లగొండ టూటౌన్: కౌండిన్య గౌడ సంఘం జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కలగోని శశాంక్‌గౌడ్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు, న్యాయవాది కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. నియాకపత్రాన్ని గురువారం నల్లగొండలో శశాంక్‌గౌడ్‌కు అందజేశారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు

నకిరేకల్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాసరావు ఉన్నత విద్యాశాఖలో కౌన్సిల్ సెక్రటరీగా పనిచేసి ఇక్కడికి పదోన్నతిపై వచ్చారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, సిబ్బంది స్వాగతం పలికి సత్కరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మర్రిగూడ: మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులతోపాటు చెట్ల కొమ్మలు కత్తిరించే కార్యక్రమం ఉన్నందున శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాజేష్ గురువారం తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మర్రిగూడ, రాజాపేటతండా, యరగండ్లపల్లి, తమ్మడపల్లి, తిరగండ్లపల్లి, బట్లపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

గీతకార్మిక సంఘం అధ్యక్షుడిగా నాతి వెంకట్రామయ్య

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ గీతకార్మిక సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా నాతి వెంకట్రామయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా అంతటి స్వామిగౌడ్, కార్యదర్శిగా అంతటి అంజయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా కొంపెల్లి వెంకటేష్‌గౌడ్, డైరెక్టర్లుగా వీరమల్ల చంద్రయ్యగౌడ్, లగ్గోని యాదయ్యగౌడ్, చెరుకు లింగస్వామిగౌడ్, పబ్బు లింగస్వామిగౌడ్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కో ఆపరేటీవ్ డైరెక్టర్ కె.దశరథ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దెల మల్లయ్యగౌడ్, నాతి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నకిరేకల్ : మొబైల్ షాప్స్ అసోసియేషన్ నకిరేకల్ పట్టణ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాక శంకర్, గౌరవ అధ్యక్షులుగా పోగుల నగేష్, బండారు నర్సింహ, జమాల్, ఉపాధ్యక్షులుగా ఎస్‌కే సయ్యద్, అజయ్, అనిల్, కోశాధికారులుగా కొండూరు సంతోష్, పోగుల వెంకన్న, నల్ల సతీష్, సహ కోశాధికారులుగా నిమ్మల శ్రీను, బండారి మహేష్, బుడిగే సతీష్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు.

లడ్డూ, పులిహోర కౌంటర్ ప్రారంభం

కనగల్: భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద గురువారం లడ్డూ, పులిహోర ప్రసాదం కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెలగొండరాశి కృష్ణ, బండమీది ఈశ్వర్, మొగుదాల గణేశ్, చనగాని లింగస్వామి, సైదులు, బస్వారాజు, యాదయ్య, శ్రీశైలం, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

చనిపోయినవారి ఓట్లు తొలగించాలి

మునుగోడు: ఓటరు జాబితాలో ఓటు హక్కు కలిగి చనిపోయి ఉంటే వారి ఓటు తొలగించాలని తహసీల్దార్ నరేందర్ బీఎల్ఓలకు సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ దీపక్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నరేష్, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

మర్రిగూడ: అక్రమంగా మద్యం విక్రయించినా, సారా తయారు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ కె.రంగారెడ్డి హెచ్చరించారు. గురువారం అజ్జలా పురం గ్రామానికి చెందిన నేనావత్ వల్లి తన వ్యవసాయ పొలం వద్ద అక్రమంగా నాటుసారా తయారు చేసి గ్రామంలోకి తీసుకెళ్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, సైదులు, వాహిద్‌పాషా, రమేష్ ఉన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

కేతేపల్లి: మండలకేంద్రానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు అవ్వారి అంథోని జన్మదిన వేడుకలను గురువారం కేతేపల్లిలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, వసతిగృహంలోని విద్యార్థులకు పండ్లు, బ్రెడ్,మిఠాయిలు పంపిణీ చేశారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కె.ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి ఎంపీటీసీ వెంకన్న పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవ చేసేవారికి గుర్తింపు



కట్టంగూర్ : సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ ముత్తిలింగయ్య, ఎంపీడీఓ సునిత



చిట్యాల: వెంబాయి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్యనేత

కేతేపల్లి: నిస్వార్థంగా సేవ చేసే ప్రజాప్రతినిధులు ప్రజలకు చిరకాలం గుర్తుండిపోతారని ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి అన్నారు. పదవీకాలం ముగిసిన చీకటిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వరావు, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమన్నారు. ఎంపీడీఓ హరికృష్ణ, ఎంపీటీసీలు దాచేపల్లి నర్మద నాగేశ్వరావు, బొజ్జ సుందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎం.వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కోట మల్లికార్జునరావు, జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్యయాదవ్, డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా పదవీ కాలం పూర్తి చేసుకున్న మండలంలోని భీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులను గ్రామస్తులు, అధికారులు, నాయకులు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగుల రవీందర్, ఉప సర్పంచ్ స్వప్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కనగల్ మండలంలో..

కనగల్: పదవీ కాలం పూర్తి కావడంతో మండల పరిధిలోని బుడుమర్లపల్లి సర్పంచ్ కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, వార్డు సభ్యులను గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పార్వతమ్మజానయ్యగౌడ్ మాట్లాడుతూ మొదటి సారి జానయ్యను, రెండోసారి తనను మంచి మెజార్టీతో గెలిపించి గ్రామానికి పదేళ్లపాటు సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామస్తులు రుణం ఎప్పటికీ మార్చిపోలేమన్నారు. అదే విధంగా తేలకంటిగూడెం సర్పంచ్ బోగరి రాంబాబును ఆ గ్రామస్తులు గజమాలతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ యేరెడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి, కార్యదర్శి రాజేశ్వరి, ఉప సర్పంచ్ మామిడాల శివ, కందుల ప్రవీణ్, చెదురుపల్లి మల్లమ్మ, అనుముల సరిత, కందుల వెంకయ్య, చిలుకల జ్యోతి పంచాయతీ సిబ్బంది కందుల రమేష్, అనుముల రామచంద్రు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల రమేష్ పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని వెంబాయి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, వార్డు సభ్యులను గురువారం తాళ్ళవెల్లంల-వెంబాయి గ్రామాల ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్యనేత సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బచ్చుపల్లి భాస్కర్‌రావు, నాయకులు అద్దెల లింగారెడ్డి, ఓర్సు శ్రీరాములు, పొనుగోటి పాండురావు, లింగయ్య, బుచ్చయ్య, వెంకన్న, లింగయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : మండలంలోని సర్పంచ్‌లకు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునిత మెమొంటోలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ అథర్ ఫర్వేజ్, సూపరింటెండెంట్ చింతపల్లి చలపతి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం వినోద, కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : చండూరు, గట్టుప్పల్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గ సభ్యులను, సర్పంచ్‌లను గ్రామస్తులు, కార్మికులు ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామపెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శాలిగౌరారం: శాలిగౌరారంతోపాటూ పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, పాలకవర్గానికి గురువారం ఘనంగా వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు.



కేతేపల్లి: చీకటిగూడెం సర్పంచ్ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న ఎంపీపీ శేఖర్

శాలిగౌరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బట్ట హరిత, ఉప సర్పంచ్ గోదల సురేశ్ రెడ్డి, వార్డు సభ్యులను స్థానిక ఎంపీటీసీ జోగు సైదమ్మ, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

మర్రిగూడ: మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్యతోపాటు పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి గురువారం వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ గౌరె అలివేలు నర్సింహ, ఇన్‌చార్జ్ ఎంపీఓ యూసుఫ్, వార్డు మెంబర్లు పల్లా యాదయ్య, పగడాల రఘు, రాజేందర్‌రెడ్డి, కొలుకులపల్లి యాదయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సర్పంచ్‌లు చేసిన సేవలు అభినందనీయమని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదని అన్నారు. పదవీ విరమణ చేస్తున్న సర్పంచ్‌లందరికీ శుభాభినందనలు తెలిపారు. ఇక ముందు కూడా ప్రజలకు సేవ చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



శాలిగౌరారంలో సర్పంచ్, వార్డుసభ్యులను సన్మానిస్తున్న ఏఎంసీ వైస్‌చైర్మన్ శేఖర్‌బాబు



మర్రిగూడ : సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానిస్తున్న జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి

నేడు ఉచిత వైద్య శిబిరం

శాలిగౌరారం: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేశ్ గురువారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కేబీకే, జేసీఐ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు సంయుక్తంగా ఉచిత వైద్య సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చండూరు : గాంధీజీ పాఠశాలలో గురువారం పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, చండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ , పద్మశాలి సంఘ కార్యదర్శి గంజి శ్రీనివాసులు, రాపోలు ప్రభాకర్, పులిపాటి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

నల్లగొండటౌన్: ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హమాలీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. సల్లా యాదయ్య, లోడంగి ఉపేందర్, వంగురి అశోక్, నాగరాజు, మధుసూదన్, శ్రీను, సతీష్, నరేష్, స్వామి అయిలేష్, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై అభిప్రాయాలు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ

నల్లగొండ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్రంగా నిరాశపరిచింది. పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఇన్‌కం టాక్స్ పరిధి స్థాయిని రూ.10 లక్షల వరకు పెంచితే బాగుండేది.

– ఉదావత్ లచ్చిరాం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నల్లగొండ

కార్పొరేట్ వర్గాలకు మేలు చేసే బడ్జెట్

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా సంపన్న, కార్పొరేట్ వర్గాలకు మేలు చేసే విధంగా ఉంది. రైతులు, కార్మికుల గురించి ఈ బడ్జెట్లో ఏ మాత్రం పేర్కొనలేదు. జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. జిల్లా నుంచి రైల్వే లైన్‌కు బడ్జెట్ కేటాయించకపోవడం దారుణం.

– నెల్లికంటి సత్యం, సీపీఐ జిల్లా కార్యదర్శి, నల్లగొండ

అంకెల గారడీ బడ్జెట్

నల్లగొండ టౌన్: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడీని తలపిస్తోంది. దీంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, మార్కెట్ స్థిరీకరణ, వడ్డీ లేని వ్యవసాయ రుణాల ప్రస్తావనే లేదు. ఉపాధి పని దినాలు, కనీస వేతనాలు పెంపు లేదు.

– ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి, నల్లగొండ

నీటి పారుదల శాఖ అధికారికి వినతి



వినతి పత్రం అందజేస్తున్న రైతులు

నల్లగొండ టూటౌన్: వందలాది మంది రైతుల వ్యవసాయ భూముల వద్దకు వెళ్లే కాలువ కట్ట బాట అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ తెలంగాణ ప్రజల పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్టెల శివకుమార్ గురువారం రైతులతో కలిసి జిల్లా నీటిపారుదల శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి ఈశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. గుర్రంపోడ్ మండలం చామలేడు గ్రామానికి చెందిన రైతులు వంద మందికి పైగా కాలువ కట్ట బాట వెంట పొలాలకు పోతామని, ఇద్దరు రైతులు కాలువ కట్ట బాటను ఆక్రమించుకుంటున్నారని వివరించారు. కొండాపురం శివారు నుంచి 5 కిలో మీటర్లు చామలేడు వరకు ఈ కట్ట ఉందని, దీనిని అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు తీసుకొని రైతులకు సహకరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు జక్కలి నాగయ్య, జక్కలి సాయిలు, బి. వెంకటయ్య, సిరాజ్, బొడ్డుపల్లి మల్లేష్, నీలకంఠ యాదయ్య, బొడ్డుపల్లి యాలాద్రి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

నకిరేకల్ : పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక సాయి మందిరంలో గురువారం నిర్వహించారు. నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల సుకన్య, గడ్డం స్వామి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్‌గా కాసం లింగయ్య, అధ్యక్షుడిగా వనమా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా తొనుపునూరి శ్రీనివాసులు, గట్టు శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారిగా ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శులుగా రాంబాబు, వలిశెట్టి స్వప్న, బాణాల రాంరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నోముల గోవిందరాజులు, వీరవెల్లి రఘునాథ్, కందగట్ల మమత, బండారు వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులుగా పోతుల రాములు, డాక్టర్ రాపోలు రఘునందన్, కూరెళ్ల శ్రీనివాస్, దేవరశెట్టి మధుసూదన్, బొబ్బలి నరసింహరెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, పిల్లలమర్రి సునీత, కందగట్ల పవన్, జోర్రిగల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి

చిట్యాల: గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి వేతనాలు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా జీపీ వర్కర్స్ యూనియన్ జెండాను మేడి శంకరయ్య ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, నర్సింహ, పరమేష్, వీసం బాబు, యాదయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు గురువారం రైస్ మిల్లు డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ సమ్మె నోటీసు అందజేశారు. చిట్యాల రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహ, జడల మల్లేశం, గోదుమగడ్డ వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, సత్తయ్య, యాదయ్య పాల్గొన్నారు.

నల్లగొండటౌన్: కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాల్లో అంగన్‌వాడీలు పాల్గొననున్నట్లు గురువారం నల్లగొండ సీడీపీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎండి బాసిద్‌కు సీఐటీయు నాయకులు సమ్మె నోటీస్ అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహులు, పాతూరి లక్ష్మి ప్రకృతాంబ, సరోజిని, శ్రీలక్ష్మీ, స్వప్న, సునీత, మంగమ్మ,పూలమ్మ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: ఈ నెల 16 నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికుల సమ్మెకు సంబంధించిన నోటీసును గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓ నాగయ్యకు అందజేసి మాట్లాడారు. ముత్తమ్మ, ఎల్లమ్మ, సునీత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కట్టంగూర్: ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ మండలంలోని మాజీ ఆదర్శ రైతులు గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు నకిరేకల్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బెజవాడ రామకృష్ణ, గండమల్ల అంతయ్య, యర్కల సైదులు, కుందారపు నర్సిరెడ్డి, బండారు యాదయ్య, పెద్ది వెంకన్న, విక్టరీ, విజయ్‌కుమార్ రెడ్డి, యర్రమాద శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా అరుణ

చండూరు: మదర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్‌గా నాంపల్లి మండలం చిట్టెంపహాడ్‌కు చెందిన సబ్బి అరుణ నియమితులయ్యారు. గురువారం ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు అరుణ తెలిపారు.

రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్

చండూరు : చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 21 రేషన్ షాపుల నూతన డీలర్ల నియామకం కోసం గురువారం ఆర్డీఓ దామోదర్‌రావు నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తుదారులు శుక్రవారం నుంచి ఈ నెల 8వ తారీకు సాయంత్రం ఐదు గంటలలోపు రూ.250 డీడీ చెల్లించి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ తెలిపారు.

రిజర్వేషన్లు వివరాలు ఇలా..

మునుగోడు మండలం చొల్లేడు, చల్మెడ, బీరెల్లిగూడెం జనరల్, లక్ష్మీదేవిగూడెం బీసీ, రావిగూడెం బీసీ(ఏ) మహిళ, గుండ్లోరిగూడెం ఎస్సీ ఉమెన్, గంగోరిగూడెం జనరల్ ఉమెన్, చండూరు మండలం శిర్దేపల్లి, ఉడుతలపల్లి బీసీ ఉమెన్, జోగిగూడెం, చండూరు-1 బీసీ, చండూరు-2 జనరల్ ఉమెన్, నాంపల్లి మండలంలోని నర్సింహులగూడెం, పసునూరు జనరల్, నాంపల్లి బీసీ ఉమెన్, తుమ్మలపల్లి ఎస్సీ ఉమెన్, మల్లపురాజుపల్లి ఎస్సీ, మర్రిగూడ మండలంలో కుదాభక్షుపల్లి బీసీ, మర్రిగూడ జనరల్, శివన్నగూడెం ఎస్సీ, గట్టుప్పల మండలం శేరిగూడెం జనరల్‌కు కేటాయించినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు ఈ నెల 15వ తారీకున అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆర్డీఓ పేర్కొన్నారు. 10వ తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు.





గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన కేసీఆర్‌కు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కేసీఆర్‌ను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- నల్లగొండ టూటౌన్

ఆధార్ అనుసంధానాన్ని ఉపసంహరించుకోవాలి

చండూరు : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఆధార్ అనుసంధానాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చండూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా మాజీ వైస్ ఎంపీపీ మందడి నర్సింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్, పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, ఉషయ్య, బరిగెల వెంకటేష్, గంట రమేష్, జెల్ల శ్రీను, బండమీడి వెంకన్న, దోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ ప్రదేశం పరిశీలన

కనగల్: పగిడిమర్రి-ఏమిరెడ్డిగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణం లేక ఇబ్బందులు పడిన గ్రామస్తుల ఇబ్బందులు తీరనున్నాయి. ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి ఇచ్చిన హామీ మేరకు వంతెన మంజూరు చేసినట్లు ప్రకటించడంతో ఆర్‌ఎండ్‌బీ ఎస్‌ఈ రాజేశ్వర్‌రెడ్డి గురువారం పగిడిమర్రి గ్రామంలో నిర్మించే ప్రతిపాదిత స్థలాన్ని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. దీంతో పాటు కొత్తపల్లి నుంచి కురంపల్లి వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులకు సుమారుగా రూ.50కోట్లకు పైగా నిధులతో ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. అదే విధంగా శిథిలావస్థకు చేరిన దోరెపల్లి వంతెనను పరిశీలించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ గోలి నర్సిరెడ్డి జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డిలు గ్రామస్తులు ఉన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

చండూరు : ఇటీవల ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న చండూరు ఎంపీడీఓ యాకూబ్‌నాయక్‌ను ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాణి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్

నల్లగొండ టూటౌన్: విద్యానగర్‌లోని పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రజలందరం కలిసి పోరాటాలతో స్థలాన్ని సాధించుకొని అభివృద్ధి చేసుకున్నామని మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ అన్నారు. పార్కులో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు, పార్కులో ఓపెన్ జిమ్ కోసం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేశారని, త్వరలోనే జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. పార్కులో బుద్ధవనం చుట్టూ రెయిలింగ్ ఏర్పాటు చేస్తామనితెలిపారు. డాక్టర్ వలిశెట్టి మనోహర్, కాలనీ గౌరవాధ్యక్షుడు సింగం రామ్మోహన్, సోమగాని శంకర్‌గౌడ్, బుట్టెడి వీరారెడ్డి, పంతులు శ్రీనివాస్, కనుకుంట్ల నవీన్‌రెడ్డి, పి.భూపాల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, చక్రపాణి, మేడ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ కోసం కిరణ్‌కుమార్‌రెడ్డి దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం: మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భువనగిరి ఎంపీ టికెట్ కోసం గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట టీ పీసీసీ అధికార ప్రతినిధులు భవానిరెడ్డి, సుధీర్‌రెడ్డి, పార్టీ ఇన్సూరెన్స్ చైర్మన్ పవన్‌మళ్ళాడి, మీడియా కోఆర్డినేటర్ వచన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు



విద్యార్థినికి కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు నితీషా

రామగిరి (నల్లగొండ): తిప్పర్తి మండలం ఇండ్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం నల్లగొండ రోహిత్ ఈఎన్‌టీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఇమానుయేల్, డాక్టర్ రోహిత్ విద్యార్థులకు ఉచితంగా వీడియో ఎండోస్కోపీ ద్వారా గొంతు, ముక్కు, ఆడియో మెట్రీ ద్వారా వినికిడి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నితీషా కంటి పరీక్షలు చేశారు. ఆస్పత్రి నిర్వాహకుడు డా.ఇమానుయేల్ మాట్లాడుతూ విద్యార్థులకు చికిత్స కూడా తమ ఆస్పత్రిలో ఉచితంగా చేస్తామన్నారు. విద్యార్థులకు మందులు అందజేశారు. ఎంపీపీ విజయలక్ష్మీ, ప్రధానోపాధ్యాయుడు వీరాచారి, రాజాకాంత పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

మర్రిగూడ: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి సహకారంతో గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పొనుగోటి శేఖర్, పగడాల చినఅంజయ్య, గ్యార యాదయ్య, ఈద రాములు, పగడాల శ్రీరాములు, సిలివేరు చంద్రయ్య, అశోక్, అంజయ్య, యాదయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

కేతేపల్లిలో...

కేతేపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో చదువుతున్న 31 మంది పదో తరగతి విద్యార్థులకు చీకటిగూడెం గ్రామానికి చెందిన విజిలెన్స్ సీఐ కోట కర్ణాకర్ పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు గురువారం విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు కె.బుచ్చిరెడ్డి, గోవర్ధన, ఉమ తదితరులు పాల్గొన్నారు.